జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 26-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 493 పేజీలు: 4 వెల : రూ.7

## ధర్మపురంలో.. ఎస్ఐ..

* ఓ మహిళను ఈడ్చుకుంటూ వెళ్లిన ఎస్ఐ * ఓ వర్గానికి ఎస్ఐ కొమ్ము కాస్తున్నాడని విమర్శలు * ఎదురుతిరిగిన గ్రామస్థులు * న్యాయం చేయాల్సిన పోలీసులే ఇలా వ్యవహరిస్తారా అంటూ గ్రామస్థుల ఆగ్రహం * పోలీసులకు వ్యతిరేకంగా మహిళల ధర్నా * జిల్లా పోలీస్‌బాస్, మహిళా సంఘాలు దృష్టికి తీసుకువెళ్లనున్న బాధిత మహిళలు

# దౌర్జన్యకాండ



**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 25 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలంలోని ధర్మపురం గ్రామంలో కొందరు పోలీసుల దౌర్జన్యకాండపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధర్మపురంలో ఇటీవల గ్రామ కంఠంలో ఉన్న ఇంటిని ఆక్రమణ దారులు జేసీబితో ధ్వంసం చేశారు. ఆ ఇంటి యజమానితో పాటు స్థాని కులు జేసిబీని అడ్డుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని బాధితులు వజ్రపుకొత్తూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వజ్రపుకొత్తూరు ఎస్సై నిహార్ ఆ ఇంటిని ధ్వంసం చేసిన వారితో ములాఖాత్ అయి తిరిగి తమ పైనే దాడికి దిగాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణ దారులను వెంట బెట్టుకుని ఎస్సై నిహార్ తన సిబ్బందితో ధ్వంసమైన ఇంటి దగ్గరకు చేరుకుని జేసీబిని తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా బాధి తులు, స్థానికులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో కోపోద్రిక్తుడైన ఎస్సై, మగ పోలీసులతో కలిసి నీలవేణి అనే మహిళను ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లడం అక్కడ ఉన్న వారిని కలచి వేసింది. ఈ సంద ర్భంగా నీలవేణి కుమార్తె రోదన అక్కడున్న వారిని కలచివేసింది. దీంతో మరికొందరు మహిళలు వచ్చి పోలీసులను అడ్డు కున్నారు. ఎస్ఐకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరిస్థితి విషమించడంతో ఎస్ఐతో పాటు సిబ్బంది వెనుదిరిగారు. ఇరువర్గాలకు నచ్చచెప్పి శాంతిభద్రతలు కాపా డాల్సిన ఎస్ఐ.. ఓ వర్గానికి కొమ్ముకాయడం, మహిళ అని చూడకుండా ఈడ్చుకుంటూ వెళ్లడాన్ని గ్రామస్థులు తప్పుపడుతున్నారు. మహిళను ఈడ్చుకువెళుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో కొందరు ఎస్ఐపై మండిపడుతున్నారు. ఎస్ఐ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎస్ఐ తీరుపై జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి దృష్టితో పాటు మహిళా సంఘాల దృష్టికి తీసుకువెళతామని బాధిత మహిళలు చెబుతున్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగులచవితి



**శ్రీకాకుళం/పలాస, అక్టోబరు25 (వార్త):** నాగులచవితి వేడుకలను ప్రజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం నాగేంద్రుని పూజకు అవసరమయ్యే పిండివంటలు, ప్రసాదాలను మహిళలు తయారు చేశారు. కుటుంబాలు, రక్తసంబంధీకులతో సహా పుట్టవద్దకు చేరుకుని పాలు, గుడ్లు వేశారు. అనంతరం టపాకాయలను పేల్చారు. అలాగే శివాలయానికి వెళ్లి పూజలు చేశారు. సాయంత్రం వేళ పంట పొలాలను చూడడానికి రైతులు కుటుంబాలతో వెళ్లారు. కాగా, పలాస మండలం శాసనం కాలనీలో నాగులచవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోస్తుండగా, పాము బయటకు వచ్చింది. దీంతో భక్తులు ఓ గిన్నెలో పాలు ఉంచగా పాము తాగి అందరినీ ఆశ్చర్యపరిచింది. పుట్టల వద్దకు భక్తులు బారులు దీరారు. పలుచోట్ల కుటుంబ సమేతంగా వన భోజనాలు నిర్వహించారు. నిమ్మాడ గ్రామంలో నాగులచవితి వేడుకలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు.



## కుమార్తెపై తండ్రి అత్యాచారం

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 25(వార్త):** పాతపట్నం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నివాసం ఉంటున్న వ్యక్తి.. తన 11 ఏళ్ల కుమార్తెపై అత్యాచారం చేశాడు. బాలిక గర్భవతి కావడంతో ఈనెల 14వ తేదీన శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిర్వహించాడు. పరిస్థితి విషమించడంతో 16న విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది. దీంతో ఎస్ఐ కేసు నమోదు చేశారు. టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు దర్యాప్తు చేశారు. శనివారం పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిందితుడిని ప్రవేశపెట్టగా నవంబర్ 7వ తేదీ వరకు రిమాండ్ విధించారు.

# 31 నుంచి ఐక్యతా యాత్రలు

* జిల్లాలో మూడు స్థాయిల్లో పాదయాత్రలు
* అందరూ భాగస్వాములు కావాలి
* ఇన్చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు




**శ్రీకాకుళం, అక్టోబరు 25 (వార్త):** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లాలో నిర్వహించే 'సర్దార్‌ఏ 150 యూనిటీ మార్చ్' (ఐక్యత యాత్ర)లో యువతతో సహా అందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కోరారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ కార్యక్రమం వివరాలు వెల్లడించారు. ఈనెల6న 'మై భారత్' నేతృత్వంలో భారత ప్రభుత్వం చేపట్టిన 'సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్'ను ప్రారంభించిందన్నారు. మంత్రిత్వ శాఖ ఇచ్చిన లక్ష్యం మేరకు జిల్లా స్థాయిలో మూడు రోజుల పాద యాత్రలు ఈనెల 31 నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తూ మూడు రోజుల పాటు పాదయాత్ర ఉంటుందన్నారు. ఈనెల 31న ఉదయం ఏడు గంటలకు సూర్య మహల్ జంక్షన్ నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియం వరకు సుమారు 500 మంది పౌరులతో మొదటి జిల్లా స్థాయి పాదయాత్ర ఉంటుందని చెప్పారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమం, సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు మాట్లా డుతూ, దేశంలోని సంస్థానాలను విలీనం చేసి, బలమైన భారత దేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, జిల్లాలో కూడా ప్రజలు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా జరుగుతున్నందున అన్ని వర్గాల ప్రజలు, యువజన సంఘాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎన్జీవో సంస్థలు పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్ని ప్రజ ల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, సమావేశాలు, మూడు రోజుల పాదయాత్రలు తదితర కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. మై భారత్ ఆధ్వర్యంలో విక్షిత్ భారత్ పాద యాత్రలు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' ద్వారా విక్షిత్ భారత్ పాద యాత్రలు నిర్వహిస్తోందని అన్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ జాతీయ గౌరవాన్ని పెంపొందించడానికి, యువతలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేయ డానికి స్మారక, భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా రాష్ట్ర నిర్మాణంలో 'జన్ భాగీదారీ' అనే ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు, కార్యకలాపాలు https://mybharat. gov.in/pages/ unity_march పోర్టల్ ద్వారా నిర్వహించబడుతున్నాయన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగేశ్వరుడి సన్నిధిలో హైకోర్టు జడ్జిలు

**జలుమూరు, అక్టోబరు 25(వార్త):** శ్రీముఖలింగంలో కొలువై అయి ఉన్నా దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తులు సుబ్బారెడ్డి శెట్టి, గేదెల తుహిన్ కూమార్ దర్శించుకున్నారు. శనివారం శ్రీముఖలింగం చేరుకున్న హైకోర్టు న్యాయమూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కలశంతో స్వాగతం పలికారు. ఆలయ విశిష్టత తెలిపారు. నరసన్నపేట, పాతపట్నం కోర్టు జడ్జీలు వీరితో పాటు పాల్గొన్నారు.



# 28న నిరసన ర్యాలీ..విజయవంతం చేయండి



**నరసన్నపేట, అక్టోబరు 25(వార్త):** నరసన్నపేట వైసీపీ కార్యాలయం వద్ద శనివారం ఈ నెల 28న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పేదవారి కోసం వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీల శ్రీకారం చుడితే వాటిని ప్రైవేటీకరణ చేసి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు తన రాజకీయ జీవితంలో పేదల కోసం ఆలోచన చేసిన సందర్భం ఒక్కటి కూడా లేదని గుర్తు చేశారు. తన తాబేదారులకు మెడికల్ కాలేజీలు అప్పగించి జెబులు నింపుకోవాలనే ఆలోచన పక్కన పెట్టాలని హితువు పలికారు. కోటి సంతకాల సేకరణ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఒక పెద్ద ఉద్యమం ల కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టమని పేర్కొన్నారు, ప్రైవేటీకరణ ఆగే వరకు పోరాడుతామని తెలిపారు. చంద్రబాబు వైఫల్యాన్ని అందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీలు ,జెడ్పీటీసీలు , రాష్ట్ర,జిల్లా , నియోజకవర్గ మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సురక్షిత మద్యం కోసం ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్’



**సారవకోట, అక్టోబరు 25(వార్త):** పాతపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాతపట్నం, సారవకోట మండలాల్లో ఉన్న తొమ్మిది మద్యం దుకాణాల వద్ద వినియోగదారుల అవగాహన కోసం “ఏపీ ఎక్సైజ్ సురక్ష” యాప్‌కి సంబంధించిన పోస్టర్లు అతికించబడ్డాయి. ఈ పోస్టర్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వినియోగదారులు “ఏపీ ఎక్సైజ్ సురక్ష” యాప్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ తరువాత, తాము కొనుగోలు చేసిన మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆ మద్యం నాణ్యత సురక్షితమైందో కాదో తెలుసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా లభిస్తుంది. ఈ నేపథ్యంలో, ప్రతి మద్యం వినియోగదారులు కూడా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తాము వినియోగించే మద్యం నాణ్యతను స్వయంగా పరీక్షించుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమాన్ని పాతపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ, “ప్రతి వినియోగదారు ఈ యాప్ ద్వారా తమ మద్యం సురక్షితమైందో లేదో తెలుసుకుని నాణ్యమైన మద్యం కొనుగోలు చేయాలి” అని సూచించారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు

**- జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి**




**పలాస, అక్టోబరు 25(వార్త):** కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, సివిల్ జడ్జియు మాధురి అన్నారు. శనివారం రాష్ట్ర , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలపై మండల న్యాయ సేవా సంఘం , పలాస వారు స్థానిక వెనుకబడిన తరగతుల బాలికల/మహిళల వసతిగృహం, పలాసలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. నిషేధ చట్టముపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ విద్యాసంస్థలు , బస్సు స్టాప్‌లు, వసతి గృహాలలో కూడా రాగ్గింగ్ నిషేధమని, అంతే కాకుండా ఎవరైనా మహిళల పట్ల లేదా బాలికల పట్ల ఇబ్బందికరంగా వ్యవహరిస్తే తక్షణమే వసతి గృహ అధికారి లేదా కళాశాల ప్రిన్సిపాల్ కి తెలియజేయాలని, బాలికలు అపరిచితులతో పరిచయాలు పెంచుకోరాదని తెలిపారు. డాక్టర్ లోకేశ్వర మాట్లాడుతూ కళాశాలలో లేదా విద్య సంస్థలలో రాగ్గింగ్ నిషేధమని, సీనియర్ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్థులతో తప్పుగా వ్యవహరించరాదని, వారిని శారీరక, మానసిక వేదనలకు గురిచేస్తే అటువంటి చర్యలు నేరమని, వాటికి పాల్పడిన విద్యార్థులకు తీవ్రమైన శిక్షలు వున్నవి అని తెలుపుతూ, నేరం రుజువు అయితే కళాశాలల నుండి బహిష్కరిస్తారని, జైలు శిక్ష మరియు జరిమానాలు కూడా కలవని, విద్యార్థులు జీవితం పూర్తిగా నాశనం అవుతుంది అని తెలిపారు. సీనియర్ విద్యార్థులు తమ జూనియర్ విద్యార్థులతో సోదర, సోదరీ భావంతో మెలిగి ఉన్నత విద్యలను అభ్యసించి అభివృద్ధి చెందాలని తెలిపారు. పలాస ప్యానెల్ న్యాయవాదిల సంఘం ఉపాధ్యక్షులు న్యాయవాదుల బి. కామేశ్వర రావు మాట్లాడుతూ పోక్సో చట్టము గురించి చెప్తూ , 18 సంవత్సరముల లోపు బాల బాలికలతో అసభ్యంగ ప్రవర్తించరాదని, వారితో తప్పుడు మాటలు, సౌంజ్ఞలు, సైగలు చేయరాదని, ఆవిధంగ చేయడము నేరము అని తెలిపారు. అన్ని విద్య సంస్థలలో గుడ్ టచ్ – బాడ్ టచ్ అంశాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు . బాలల పట్ల లైంగిగ వేధింపులేకాక వారిని మానసిక వేదనకు గురిచేయడము కూడా నేరమని , వీటికి జీవిత ఖైదు, జరిమానాలు కలవని తెలిపారు. రాగ్గింగ్ తదుపరి పనిచేసే కార్యాలయాలలో, పని స్థలాలలో మహిళల పట్ల గౌరవప్రదంగ మెలగాలని, వారిని సోదరీ భావంతో చూడాలని అసభ్యంగ ప్రవర్తించరాదని, వారితో తప్పుడు మాటలు, సౌంజ్ఞలు, సైగలు చేయరాదని, ఆవిధంగ చేయడము నేరమని తెలిపారు. ఇందుకొరకు పోష్ అనే చట్టం కూడా చేయబడిందని తెలిపారు. సీనియర్ న్యాయవాది బి.యు మాధురికామేశ్వర రావు పట్నాయక్, ప్యానెల్ న్యాయవాది, ఉపాధ్యక్షులు , న్యాయవాదులు రజనీకుమార్, కే.లోకేశ్వర రావు, బాలసదనం బాలసదనం సూపర్వైజర్ , లతా, సంక్షేమ అధికారిని డి. కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువే ఉత్తమ భవిష్యత్‌కు సోపానం



**సోంపేట, అక్టోబరు 25(వార్త):** విద్యార్థి దశలో క్రమశిక్షణ, సమయ పాలన,సంకల్ప వైకిరి తో చదివే వాళ్ళే భవిషత్తుకు ఆనవాళ్లుగా మిగులుతారని, ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమ బద్ధంగా చదువుకొని,సకల సద్గుణ శోభితులై రాణించాలని ప్రముఖ మనోవికాస నిపుణులు,జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాంబుడ్డి గణపతి విద్యార్థులకు ఉద్బోధించారు. కంచిలి మండలం నువ్వాగడా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ పాడి అధ్యక్షతన జరిగిన ఈ మనో వికాస తరగతులలో ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు నుద్దేశించి రాంబుడ్డి గణపతి మాట్లాడుతూ జీవితంలో సుఖ దుఃఖాలు వెలుతురు,చీకటిలా వచ్చి పోతుంటాయని,సమస్యలకు భయపడి పారిపోకుండా నిర్మల చిత్తంతో,సృజనాత్మకత ఆలోచనలతో ఎదురొడ్డి విజయ తీరాలకు చేరుకోవాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు గణితంలో నూటికి నూరు మార్కులు ఎలా సాధించవచ్చునో, గణితంలో మెలుకువలు విద్యార్థులకు సూక్ష్మంగా వివరించారు.ఈ సందర్భంగా మనో వికాస నిపుణులు రాంబుడ్డి గణపతి గారికి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది గోపి,దాసరి తిరుపతి రావు, చైతన్య,సహదేవ్ గౌడ్, విజయ్ కుమార్, నిగ్గు యాని ప్రధాన్,జగన్నాథం,మల్లేష్, రామ శంకర్,సరసపాడియా,అశోక్ సవర, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళలు చట్టాలపై అవగాహన ఉండాలి

**కోటబొమ్మాళి, అక్టోబరు 25(వార్త):** మహిళల కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాధుల సంఘం అద్యక్షుడు లఖినేని శ్రీనివాస్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్డు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ అద్యక్షులు ఎం. రోషిణి ఆదేశాలు మేరకు శనివారం స్థానిక కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు, మహిళలకు సంబందించిన చట్టాల పై ఆయన అవగాహన కల్పించారు. ర్యాగింగ్కు పాల్పడిన, పాల్గొన్న, ప్రోత్సహించిన అలాంటి వారికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేలు జరిమాన విధించటం జరుగుతుందని అమె తెలిపారు. లైగింక వేధింపులు, మహిళల యొక్క అపహరణ, మానవ అక్రమ రవాణా చేసే కఠిన శిక్షలు ఉన్నాయని అమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వి. అప్పలనాయుడు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## 108 దంపతులతో నాగ బంధ ప్రతిష్ఠ



**కోటబొమ్మాళి, అక్టోబరు 25 (వార్త):** చిన్నహరిశ్చంద్రపురంలో గల శ్రీ పంచధామ క్షేత్రంలో శనివారం నాగుల చవితి సందర్భంగా 108 దంపతులచే నాగ బంధ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంతాన సాఫల్యం, లోక కళ్యాణం నిమిత్తం సంతానలేమితో భాధపడుతున్న దంపతులచే గ్రహదోష నివారణ కోసం 100 నాగబంధాలు 108 దంపతులచే ప్రతిష్టించటం జరిగిందని ఆలయ ధర్మకర్త ఉప్పాడ కనకరాజు తెలిపారు.

## జ్ఞానభారతి స్కూల్ విద్యార్థి ప్రతిభ



**ఇచ్ఛాపురం, అక్టోబరు 25(వార్త):** జ్ఞానభారతి పాఠశాలకు చెందిన 11వ తరగతి విద్యార్థి మహమ్మద్ క్రమాన్ ఆక్మాల్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్ 19 అంతర్ జిల్లాల అథ్లెటిక్ పోటీలలో 4%ఇ%100 రిలే పరుగులో తృతీయ స్థానాన్ని సాధించాడు. పశ్చిమగోదావరి జిల్లా పెదవేగిలో ఈ పోటీలు ఈనెల 23 24 తేదీల్లో జరిగాయి. జిల్లా జట్టులో సభ్యునిగా ఈ పోటీలలో అతను పాల్గొన్నాడు. తృతీయ స్థానాన్ని సాధించిన విద్యార్థిని పాఠశాల సెక్రటరీ సీఈవో జోహార్‌ఖాన్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీగా సుల్తానా, ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యిదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు అభినందించారు.

## దాతలూ..ఆదుకోండి..!



**మెళియాపుట్టి, అక్టోబరు 25(వార్త):** కుటుంబాన్ని పోషించాల్సిన పెద్దదిక్కు మంచాన్న పడడంతో భార్య, పిల్లలకు దిక్కుతోచని పరిస్థితి నెలకొనడంతో ఆ కుటుంబం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే మెళియాపుట్టి మండలం, చాపర గ్రామానికి చెందిన బాద మధు అనే యువకుడికి రెండు కిడ్నీలు పడైపోవడంతో విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం డయాలసిస్ కూడా జరుగుతుంది. అయనకు భార్య బీన, ఇద్దరు ఆడపిల్లలు సాత్విక, రుహిలున్నారు. మధు పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడని అంతలోనే కిడ్నీలు దెబ్బతిని, అనారోగ్యం పాలే ఇలా ఆసుపత్రి పాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో కుటంబం రోదిస్తుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఎవరైనా ఆర్థిక సహాయ సహాయం చేయాలని వారు కోరుతున్నారు. ఎవరైనా దాతలు సహకారమందించినట్లయితే ఈ (ఫోన్ పే నెం. 8897657003) కు అందించాలని వారు అభ్యర్థిస్తున్నారు.

## బెల్లుపడలో కార్డెన్ సెర్చ్

**ఇచ్ఛాపురం, అక్టోబరు25 (వార్త):** బెల్లు పడ లో టౌన్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్ ఐ ఎం.ముకుంద రావు పర్యవేక్షణ లో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 5 వాహనాలు సీజ్ చేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సందడి చేసిన కుమానన్ సేతురమణ

**మందస, అక్టోబరు 25(వార్త):** 'సరిలేరు నీకెవ్వరూ' సినిమాలో 'కుమానన్ సేతురమణ' 'రమణ లోడెత్తాలిరా.. చెకోపోస్టు పడతాది' అనే డైలాగ్తో అందర్నీ ఆకట్టుకున్నారు. ఆయన ఈ ప్రాంతంలో శనివారం సందడి చేశారు. ఆయనతో యువకులు సెల్ఫీ తీసుకోవడానికి ఎగబడ్డారు. ఈ ప్రాంతానికి వచ్చిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కుమానన్ సేతురమణ ప్రత్యేకంగా మందసకు చెందిన మిస్క గణపతి, యానాది వాసుదేవు, అజయ్, పరమేష్, యోగి, బుసకల మురళీ, కోనారి సింహాద్రిలకు ప్రత్యేకంగా ఫోటో తీసుకోవడానికి అవకాశమిచ్చారు. దీంతో వారంతా సంబరపడిపోయారు.





## ప్రతీ ఇంటికి కుళాయి జలజీవన్ మిషన్ లక్ష్యం

**పలాస, అక్టోబరు 25(వార్త):** జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తున్నట్టు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం పలాస టిడిపి కార్యాలయంలో జలజీవన్ మిషన్ నూతన ఎస్ఈ శంకర్‌బాబు, సంబంధిత అధికారులతో మూడు మండలాల్లో జరుగుతున్న పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. కొన్ని గ్రామాల్లో ట్యాంకులు కోసం స్థలాలు లేవు అని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకు తెలియజేయగా, ఎమ్మార్వో తో కోఆర్డినేట్ చేసుకొని ట్యాంకుల కోసం స్థలం లేని గ్రామాల్లో సర్వే చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పనులు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా పనులు చేపట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో డీఈ సూర్యనారాయణ, జేఈ సతీష్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పీరుకట్ల విఠల్ రావు, గాలి కృష్ణారావు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సవరపద్మాపురంలో నాలుగు పురిల్లు దగ్ధం



**మందస, అక్టోబరు 25(వార్త):** సవరపద్మాపురంకాలనీ అనే గిరిజన గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సవర లాలు, సవర ఉదవ్, సవర ఢిల్లీ, సవర శోబిన్లకు చెందిన పురిల్లు పూర్తి కాలిపోయాయి. ప్రమాదం జరిగినప్పుడు బాధితులు అందుబాటులో లేకపోవడంతో కనీసం ఒక్క వస్తువు కూడా బయటకు తెచ్చే అవకాశంలేకపోయింది. అసలే పేద గిరిజనులైన బాధితులు ఉన్న ఇళ్లు అగ్ని ఆహుతి కావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న తక్షణమే సర్పంచ్ సురేష్‌కుమార్ పాణిగ్రాహి సంఘటనా స్థలానికి వెళ్లి, బాధితులను పరామర్శించారు. అధికారులతో మాట్లాడి ఆదుకుంటామని చెప్పారు.

## మందస ఎస్ఐ కృష్ణమోహన్ మానవత్వం



**మందస, అక్టోబరు 25 (వార్త):** సవర పద్మాపురం కాలనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టు బట్టలతో గిరిజనులు మిగిలిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మందస ఎస్ఐ కె.కృష్ణమోహన్ తక్షణమే స్పందించారు. సర్వస్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు తనదైన శైలిలో ఆదుకున్నారు. బియ్యం, కూరగాయలు, ఇతర సామాగ్రిని అందజేశారు. ప్రమాదంలో ఇళ్లుతో పాటు సర్వస్వం కోల్పోయిన గిరిజనులకు ఎస్ఐ కృష్ణమోహన్ చూపిన దాతృత్వంపై గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణమోహన్ మానవత్వంపై స్థానికులు అభినందనలు తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

**పలాస, అక్టోబరు 25(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజాఉద్యమం నిర్వహించింది. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, 3వ వార్డు, పద్మనాభపురంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ రచ్చబండ మరియు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి.అప్పలరాజు ముఖ్యఅతిథిగా, పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్ సవర.సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో, స్థానిక వైస్సార్సీపీ నాయకులు డొక్కరి.దిలీప్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బదకల.బాలమ్మ, రంది.రాజారావు, డిక్కల.రాంబాబు, కుమ్మరి.భోగేష్, కిక్కర.ఆదినారాయణ, కొండే.రాజారావు, వైస్సార్సీపీ రాష్ట్ర మునిసిపల్ విభాగం సంయుక్తంగా కార్యదర్శి బడగల.బల్లయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ బోర.కృష్ణారావు(బుజ్జి), పట్టణ ఉపాధ్యక్షులు, గుజ్జు.జోగరావు, నర్తు.వెంకటరమణ, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం, వాణిజ్యవిభాగం అధ్యక్షుడు తూముల.శ్రీనివాసరావు, మునిసిపల్ కౌన్సిలర్ సనపల.సింహాచలం, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం ఉద్యోగులు మరియు పింఛను దార్లు విభాగం అధ్యక్షుడు కంచరాన.చినబాబు మాస్టర్, వైస్సార్సీపీ పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి.సంతోష్ కుమార్, పట్టణ వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, కాశీబుగ్గ వైశ్యసంఘం మాజీ అధ్యక్షుడు కొంచాడ రాజాశ్రీకాంత్ వైస్సార్సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు కర్రి.మాధవరావు, బిరాటి.వల్లభారవు, పప్పల ప్రసాదరావు, వైస్సార్సీపీ పట్టణ కార్యదర్శులు , సిందిరి.నరేష్, మార్పు.రాము, వైస్సార్సీపీ పట్టణ నాయకులు మార్పు.యుగంధర్, యళ్ల.సంతోష్, బోనెల.రవి, తమాడ.కోదండరావు, సాసుమాను.శ్యాంసుందర్, నెయ్యల.శివ తలగాన.కిషోర్ కొవ్వూరు.రాజేష్, పాలక.మినర్వ, స్థానిక యువకులు అజయ్, పాలిన.తిరుపతి, తొంప.తిరుపతి, సవర.రాయుడు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, మహిళలు మరియు యువకులు పాల్గొన్నారు.



## డ్వాక్రా రుణాలతో మహిళల వ్యాపారాలు : ఏపీఎం

**మందస, అక్టోబరు 25(వార్త):** పొదుపు అప్పుల తోనే మహిళల వ్యాపారాల చేసుకుంటూ, ఆర్థికంగా స్థిరపడుతున్నారని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. బైరిసారంగపురం పంచాయతీలో మహిళా సంఘాల పనితీరు పొదుపులు, అప్పులు వారు చేస్తున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను, వ్యాపారాలను పరిశీలిస్తూ మాట్లాడారు. గత 20సంవత్సరాల కిందట కేవలం రోజుకు ఒక్క రూపాయి చొప్పున్న నెలకు 30రూపాయలతో పొదుపును ప్రారంభించిన మహిళా సంఘాలు పంచ సూత్రాలను పాటిస్తూ, ప్రస్తుతం కొన్ని గ్రామ సంఘాలలో స్వయం సమృద్ధి సాధించారన్నారు. మహిళలు దాచుకున్న పొదుపు సంఘం నిధులనుంచే అప్పులు వాడుకొని, సొంతంగా వ్యాపారాలు చేసే స్థాయికు ఎదిగాయన్నారు. మహిళా సంఘాలు బ్యాంకు, శ్రీనిధి రుణాలతో పాటు ప్రస్తుతం దాచుకున్న పొదుపు నుంచి సంఘాలు స్వయం సమృద్ధి సాధించి ప్రస్తుతం సభ్యురాలకు అప్పు ఇచ్చి వ్యాపారాలు చేయించడం విశేషమన్నారు. మందస మండల పరిధిలో గల 2006సంఘాలలో మహిళలు దాచుకున్న పొదుపులు వారి సేవింగ్ ఖాతాలలో అక్షరాల 32కోట్ల రూపాయలున్నాయన్నారు. వీటిని బ్యాంకు ఖాతాలో ఉంచుకోకుండా సభ్యులంతా ఐకమత్యంతో సమావేశం జరుపుకొని, సంఘ సభ్యులకు అప్పులు ఇచ్చి నెలవారి ఒక్క రూపాయి వడ్డీతో వసూలు చేసుకుంటే ఈ సంఘాలకు నెలవారి ఆదాయం సుమారు 32లక్షలు సంఘాలకు వస్తుందని వివరించారు. ఈ ఏడాది మండలంలో కొన్ని గ్రామాల నుంచి సుమారు 4కోట్ల రూపాయలు పొదుపుల నుంచి అప్పులుగా వినియోగించుకొని వ్యాపారాలు



చేస్తున్నారని వివరించారు. మహిళా సంఘ సభ్యులు వస్త్ర వ్యాపారాలతో పాటు ఫాన్సీ షాపులు, ఆభరణ వస్తువుల అమ్మకం, తినుబండారాల తయారీ అమ్మకం, గృహ నిర్మాణ మెటీరియల్ తదితర అన్ని రకాల వ్యాపారాల్లో కూడా మహిళలు చక్కగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు వీవోఏలు రాణి, పద్మజ, పుణ్యావతితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ మీనాక్షి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలను నేర్పిస్తాం



**పలాస, అక్టోబరు 25(వార్త):** భారతీయ సంస్కృతినీ, సనాతన సంప్రదాయలును పాఠశాలలో నేర్పిస్తామని ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు అన్నారు. శనివారం నాగులచవితి పర్వదినము పురస్కరించుకొని శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామక్రిష్ణపురము హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాలు, పండ్లు, పువ్వులు, చవితి ప్రసాదాలు చిమ్మిలి, సలివిడి, పానకాలును, పట్టుకొని పాఠశాల ప్రాంగణంలో ఉన్న పుట్టవద్దకు వెళ్ళి నాగదేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ సహజసిద్ధంగా సర్పాలు అనేవి విష ప్రాణులు అయినప్పటి, అవి శివుని (దేవుని) మెడలో ఉండడము వలన అందుకుంటున్నాయని, మనమందరము పూజలు నిత్యము దైవానికి దగ్గరగా నివసిస్తే మనము కూడా సమాజము చేత గౌరవింపబడతామని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగామన భారతీయ సంస్కృతినీ, సనాతన సంప్రదాయలును మరవకుండా, విద్యార్థి దశనుండే అలవాటు చేయాలని, ఈ స్కూల్ నందు అన్ని పండగలు సమర్థవంతంగా, సందేశాత్మకంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యతేజ, లావణ్యక్రిష్ణ, దాలేటి, మమతా, ప్రవీణ, కిరణ్, గురునాథ్ వార్డెన్ చంద్రశేఖర్, పురుషోత్తం, మౌనిక, అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనకు కూటమి పెద్దపీట

**పలాస, అక్టోబరు 25 (వార్త):** జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తుందని, కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నదని, సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నదని స్థానిక కూటమి నాయకులు అన్నారు. శనివారం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వద్ద ఆర్ఓబి రోడ్డు విస్తరణలకు సంబంధించిన అధికారులు, అధికార పార్టీ నాయకులు సమావేశమయ్యారు. జరుగుతున్న పనులను పర్యవేక్షించి, చుట్టుపక్కల ఉన్న వర్తకులు, నిర్వాసితులతో మాట్లాడి రోడ్లు విస్తరణ గురించి అధికారుల సమక్షంలో వివరించారు. బ్రిడ్జి పూర్తయ్యే వరకు తొలగించిన భవనాలను పునర్నిర్మించకూడదని షాపు లు తొలగింప కార్యక్రమంలో వ్యాపారులకు ఎటువంటి అన్యాయం జరగదని, తెలియకుండా ఏమైనా జరిగితే తమ దృష్టిలోనికి తీసుకురావాలని కూటమి నాయకులు వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్



చైర్మన్ వజ్జ బాబురావు, పలాస తాసిల్దార్ కళ్యాణ చక్రవర్తి, కమీషనర్ నడిపేన రామారావు, లొడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్త, గురిటి సూర్యనారాయణ, చంద్రశేఖర్ త్యాడి, సప్ప నవీన్, ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, తెలుగుదేశం ముఖ్య నాయకులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## మృదంగ పోటీల్లో జాతీయస్థాయికి గౌతం



**ఇచ్ఛాపురం, అక్టోబరు25 (వార్త):** కంచిలి మండలం జాడపూడి గ్రామానికి చెందిన బోయిరిశెట్టి గౌతం యువజన ఉత్సవాలు లో భాగంగా శ్రీకాకుళంలో జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన సంగతి విధితమే, రాష్ట్రస్థాయి విజయవాడలో జరిగిన కళా ఉత్సవాల్లో మృదంగ విభాగంలో ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా గౌతమ్ గురువు చలపరాయి వినోద్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నుంచి మొట్టమొదటిసారిగా మృదంగా కళాకారులు జాతీయ స్థాయికి వెళ్ళటం హర్షించదగ్గ విషయమని, ఆముదలవలస ఏ గ్రేడ్ కళాకారులు బ్రహ్మశ్రీ మావుడూరు సూర్యప్రసాద్ శర్మ ఆశీస్సులతో ఇంతటి ఘన విజయం సాధించామని, గురువు సూర్యప్రసాద్ కీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, తెలియజేస్తూ, ధన్యవాదాలు తెలియజేశారు. జాతిస్తాయి అర్హత సాధించిన బోయిర్శెట్టి గౌతమ్ ని మహతీ సాంస్కృతిక కళాసేవ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గొనప లక్ష్మణమూర్తి, అధ్యక్షులు రంగాల జానకిరామ్ రెడ్డి, ఉపాధ్యాక్షులు నర్తు గంగయ్య మాస్టర్, జీరు మోహన్రావు , కొప్పల హేమంత్, కారింగి తులసయ్య మాస్టర్, తిప్పన దాలయ్య రెడ్డి, బోర రామారావు, దూట్ల వెంకటేశం, కారంగి త్రినాథ్ రెడ్డి, ధనాలశెట్టి కూర్మారావ్ తదితరులు జాతీయ స్థాయి అర్హత పొందిన గౌతమ్ ని, గురువు చలపరాయి వినోద్ కుమార్ ని శుభాభినందనలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో ప్రథమ స్థానం పొంది మన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అభిప్రాయపడ్డారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఘనంగా లోక కళ్యాణ యజ్ఞం

**సోంపేట, అక్టోబరు 25(వార్త):** కంచిలి మండలం సూది పుట్టుక గ్రామంలో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా శనివారం అలేఖ్ స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన లోక కళ్యాణ యజ్ఞం వైభవంగా జరిగింది. కంచిలి మండలం సోంపేట మండలం ఇతర చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అలేఖ్య స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి పర్యవేక్షణలో జరిగిన ఈ యజ్ఞ హెూమానికి కంచిలి మండలం సీనియర్ వైసీపీ నేత, జడ్పిటిసి ప్రతినిధి పిప్పిలి కృష్ణారావు హాజరయ్యారు. యజ్ఞ హెూమంలో పాల్గొని స్వాముల ఆశీస్సులను తీసుకున్నారు



# భక్తిశ్రద్ధలతో నాగులచవితి

-వాడవాడలా నాగేంద్రునికి పూజలు..-పుట్టల వద్ద బారులు దీరిన భక్తులు..-నైవేద్యాల సమర్పణ

### చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి



**పోలాకి, అక్టోబరు 25(వార్త):** మబగాంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను కుటుంబ సభ్యులతో కలిసి పుట్టల పాలు పోసి నాగదేవతను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ నాగేంద్రుడు ఆశీస్సులతో భారతదేశ ప్రజలందరికీ ,రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని పాడిపంటల మంచిగా పండేందుకు నాగేంద్ర ఆశీస్సులు ప్రజలందరికీ అందించాలని ప్రార్థించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.

**కోటబొమ్మాళి, అక్టోబరు 25(వార్త):** నాగులచవితి సందర్భంగా శనివారం వాడవాడల నగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం నిమ్మాడ తన స్వగ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, తన సతీమణి, మాజీ సర్పంచ్ కింజరాపు విజమాధవిలు కుమారులతో కలిసి పుట్టలో పాలుపోసి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలానాటి అచార వ్యవహారాలు అంతరించపోతుండడం వల్లనే మనుషులు మధ్య సత్త సంబందాలు దూరమవుతున్నాయని ఇటువంటి పండగల సమయాలలోనైనా ఎక్కడ ఉన్నవారైన స్వగ్రామానికి వచ్చి అందరుతో సంతోషాలను పంచుకోవాలని హితవు పలికారు. మండలం వ్యాప్తంగా నాగులుచవితి పూజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ, నగర వాసులు సమీపంలోని తమ స్వగ్రామాలకు తరలివెళ్ళి, నాగేం ద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి, గ్రామీణ ప్రాంతాలలోనే సంతోషాల నడుమ జరుపుకున్నారు. నాగేంద్రుడు పుట్టలో పాలుపోసి, కోడిగుడ్లు, వడపప్పు, నువ్వు, తెలగపిండితో చేసిన ప్రసాదాలను సమర్పించారు. మొక్కుల ప్రకారం కొందరు నాగేంద్రుడుని ప్రత్యేక వంటకాలు, వస్త్రాలను సమర్పించుకున్నారు. ఆయనతోపాటు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్టి కింజరాపు ప్రభాకర్, నిమ్మాడ సర్పంచ్ కింజరాపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.





**ఎల్ఎన్ పేట/ హిరమండలం, అక్టోబరు 25(వార్త):** హిరమండలం, ఎల్ ఎన్ పేట మండలాల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితి శుభాకాంక్షలు పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా వేడుకలని జరుపుకున్నారు కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున భక్తులు ఎంతో నిష్టగా పుట్టల వద్దకు వెళ్లి పాలు, నువ్వుల చలివిడి ,గుడ్లు, అరటిపండు తదితర వస్తువులను పుట్టలో వేసి నమస్కారం చేసి పూజలు చేశారు. సాయంత్రం పెద్దలు ఆనవాయితీ ప్రకారం తమ పంట పొలాలను చూసి పంటను పంటలను మంచిగా ఉండాలని నమస్కరించుకుని రాత్రి బానిసంచ కాల్చి ఆనందంగా జరుపుకున్నారు. తమను చల్లగా చూడాలని దీవించాలని నాగేంద్రుని వేడుకుంటూ పెద్ద ఎత్తున పూజలు చేశారు.


### నాగుల చవితి ఉత్సవాల్లో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు



**సారవకోట, అక్టోబరు 25(వార్త):** పోలాకి మండలం జిల్లేడు మాకివలస గ్రామంలో శనివారం జరిగిన నాగుల చవితి పర్వదిన పూజకార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసు నాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆయన పంట పొలాల ఆవరణలో ఉన్న నాగదేవత పుట్ట వద్దకు వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు.

### నాగేంద్రుడు దర్శనం..!





**మెళియాపుట్టి, అక్టోబరు 25 (వార్త):** నాగులచవితి రోజున నాగేంద్రుడు (నాగుపాము) మెళియాపుట్టి లోని ఓ స్వగృహంలో కనిపించడంతో గ్రామస్తులు చాలామంది వచ్చి దర్శించుకుని చూసి పాలు పెట్టిన సంఘటన చోటుచేసుకుంది. శనివారం నాగులచవితి సందర్భంగా ఎగువ వీధిలో పట్నాన రాము ఇంటిలో నాగేంద్రుడు నాగుపాము దర్శనమివ్వడంతో స్థానికులంతా పాలు,గుడ్లు పెట్టి పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నాగుల చవితి వేడుకలు భక్తులు నిర్వహించారు.

**వీరఘట్టం, అక్టోబరు 25(వార్త):** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రజలు ఎంతో భక్తి భావాలతో ఘనంగా వేడుకల్ని జరుపుకున్నారు .కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున భక్తులు ఎంతో నిష్టగా పుట్టల వద్దకు వెళ్లి పాలు, నువ్వుల ముద్ద ,గుడ్లు, అరటిపండు వంటి మొక్కుకున్న వస్తువులను పుట్ట లో వేయటం ఆనవాయితీ. తమ తమ పొలాల్లో ఉన్న పుట్టల వద్దకు, అలాగే అందుబాటులో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి మొక్కలు తీర్చుకొని అన్ని విధాల తమ కుటుంబాన్ని ఆశీర్వదించాలని ప్రార్థనలు గావించారు. గ్రామాల్లో నాగుల చవితి రోజున పెద్ద పెద్ద పండుగ వాతావరణమే కనిపిస్తుంది. ఇంటిల్లపాది పుట్టల వద్దకు వెళ్లి తమను చల్లగా చూడాలని దీవించాలని నాగేంద్రుని వేడుకుంటూ పెద్ద ఎత్తున పూజలు చేశారు



## మందసలో సామూహిక గాయత్రి యజ్ఞం నిర్వహణకు ఏర్పాట్లు



**మందస, అక్టోబరు 25 (వార్త):** మందస పట్టణంలో సామూహిక గాయత్రి యజ్ఞం నిర్వహణకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఉత్తరాఖండ్ కు చెందిన శాంతి కుంజ్ హరిద్వార్ కు చెందిన గాయత్రి పీఠం ప్రతినిధులు ఇప్పటికే మందస వచ్చి, గ్రామ పెద్దలతో సంప్రదించారు. భారీ ఎత్తున సామూహిక గాయత్రి యజ్ఞం చేయడానికి నిర్ణయించడంతో మందస పట్టణానికి శివార్లలో గల జీకేనాయుడు ప్లాట్స్ లోని దేవరశెట్టి మార్కండేయులు స్థలాన్ని ఎంచుకుని, చదును చేస్తున్నారు. ఈ బాధ్యతలను ఆధ్యాత్మిక వేత్త, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ప్రభాకర్ పట్నాయిక్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు పర్యవేక్షిస్తున్నారు. డిసెంబరు 5, 6, 7 తేదీలలో శ్రీగాయత్రి సామూహిక 108 పీఠాలు తో యజ్ఞం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు. భూమి పూజ, శుభం రాట ఈనెల 31నఉదయం 9గంటలకి పూజా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



### -కరుణించి కాపాడు నాగమ్మ ..

**పలాస, అక్టోబరు 25(వార్త):** నాగమ్మ తల్లి... సంధ్య పొద్దు వేళ పగడ విప్పి శివలెత్తే నిన్ను చూసి గగ్గోలు పెట్టినా... కోపం వద్దు. పొలం పనులో.. మరొకటో పూర్తిచేసుకుని ఇళ్లకు చేరే సమయాన నీ కంటపడితే బుసలు కొట్టి.. కాటేయకు. గొర్రెలు, బర్రెలు, దూడలు, మా కన్న బిడ్డలు.. వంశాలు నిలవాలి.. మా చేలన్నీ పండాలి. కోడిగుడ్లు, నువ్వు ఉండలు, కడు పారా పాలు పోసి మనసారా కొలుచుకుంటాం. అంటూ నాగుల చవితి సందర్భంగా పలాస నియోజకవర్గ ప్రజలు ఘనంగా నాగేంద్రుడికి, నాగదేవతకు పూజలు చేశారు. నాగుల చవితి సందర్భంగా శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి నాగేంద్రుడు- నాగమ్మ తల్లిని ఆరాధించారు. నాగుల వస్త్రాలు సమర్పించారు. చిమ్మిలి, చలిమిడి, గుడ్లు, పాలు నైవేద్యంగా అందించారు. చిన్నారులు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. పలుచోట్ల కుటుంబ సమేతంగా వన భోజనాలు ఆరగించారు. నాగుల చవితి వేడుకలను పలాస నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి, పుట్టల వద్దకు చేరుకొని, ముందుగా పుట్టలను అలంకరించారు. చిమ్మి లి ప్రసాదం, గుడ్లు, పాలు పోసి పూజించారు. పలాస కు చెందిన శివాజీ నగర్ షిరిడి సాయి సంస్థాన్ ఆలయ చైర్మన్, పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్( బాబా) తన కుటుంబ సభ్యులతో కలిసి నాగమ్మకు ప్రత్యేక పూజలు జరిపారు. నైవేద్యం సమర్పించారు. అలాగే వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు చినంచల లో కుటుంబ సమేతంగా సమీప వ్యవసాయ క్షేత్రంలో పుట్ట వద్దకు వెళ్లి నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





**మందస, అక్టోబరు 25(వార్త):** నాగులచవితి వేడుకలను ప్రజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామునే నిద్ర మేల్కొన్న మహిళలు నాగేంద్రుని పూజకు అవసరమయ్యే పిండివంటలు, ప్రసాదాలు తయారు చేశారు. గ్రామాల్లో చవితిపువ్వులకు డిమాండ్ పెరిగింది. నాటుకోడిగుడ్లుకు కూడా గిరాకీ పెరిగింది. కుటుంబాలు, రక్తసంబంధీకులతో సహా పుట్టవద్దకు చేరుకుని సంస్కృతి, సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అనంతరం టపాకాయలను పేల్చారు. ప్రతీ గడపలో నాగులచవితి సందడి కనిపించింది. సాయంత్రం వేళ ఆచారంగా వస్తున్న చవితిరోజున పంట పొలాలను చూడడానికి రైతులు కుటుంబాలతో వెళ్లారు. మూలిపాడులో సంప్రదాయంగా వస్తున్న నాగులపంచమిని సర్పంచ్ గుసిరి వెంకటరావు, సరస్వతీ దంపతులు పొలాల మధ్య జరుపుకొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తున్న ఈ చవితిని ఆ కుటుంబమంతా భక్తి, శ్రద్ధలతో పచ్చని వరిపంటలో పుట్ట వద్ద ప్రత్యేక వంటకాలతో పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546